AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
సంపుటి : 15
సంచిక : 200
శనివారం 17, మే 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# ఇది ట్రైలరే



- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

వివరాలు 2లో..

# కమీషన్ల సర్కార్



వివరాలు 2లో..

- తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్
- ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కేటీఆర్
- తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ

వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు.

# ఫ్యూచర్ సిటీకి అండర్ గ్రౌండ్ విద్యుత్



- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

వార్త 8లో



# హరీష్ రావు నివాసానికి కేటీఆర్

వార్త 2లో

## అమెరికాకు కవిత ప్రయాణం

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు.

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం



వార్త 2లో



# కమిషన్లతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వమే

వార్త 2లో

# ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

వార్త 2లో

- రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

:తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియచేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.



వార్త 2లో



# మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

వార్త 2లో

రాష్ట్రం దివాళా తీసిందన్నా...పట్టించుకోని భట్టి

ఇద్దరి మధ్యా తారాస్థాయిలో విభేదాలు

బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు

# కమీషన్ల సర్కార్

### తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్

### ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కేటీఆర్

### తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

## హరీష్ రావు నివాసానికి కేటీఆర్

### అమెరికాకు కవిత ప్రయాణం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ-ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం

### ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

## అస్సాం సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం

### సింగర్ గాయత్రి హజారికా కన్నుమూత

గౌహతి, అస్సాం సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ అస్సామీ సింగర్ గాయత్రి హజారికా (44) కన్నుమూశారు. గత కొంత కాలంగా పెద్దప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆమె గువహతిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సరా పాటే పాటే ఫాగున్ నామే పాట ద్వారా సింగర్‌గా మంచి గుర్తింపు పొందిన గాయత్రి 44 ఏళ్ల వయస్సులోనే మరణించడంతో అస్సామీ సంగీత పరిశ్రమ తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. తుమి కున్ బిరోహి అనన్య, జంక్ నాసిల్ బోనోట్, క్నుజీ జోపోన్ వంటి అద్భుతమైన పాటలతో ద్వారా గాయత్రి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. గాయత్రి మరణవార్త తెలుసుకుని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, ఆమె అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. సింగర్ గాయత్రి హజారికా మరణం పట్ల అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గాయత్రి అద్భుతమైన స్వరం, అస్సామీ సంగీతానికి ఆమె చేసిన శాశ్వత కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గాయత్రి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసోం గణ పరిషత్ అధ్యక్షుడు అతుల్ బోరా కూడా ఎక్స్ వేదికగా గాయత్రి హజారికా మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆమె ఆత్మీయ స్వరం అస్సామీ సంగీతాన్ని సుసంపన్నం చేసిందని.. లెక్కలేనన్ని హృదయాలను తాకిందని పేర్కొన్నారు. ఆమె చిన్న వయస్సులో మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఇది ట్రైలరే


### అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం

### ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం

### మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక

### భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి





**భుజ్, అక్షిత ప్రతినిధి :**

దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

### రాష్ట్రం దివాళా తీసిందన్నా...

### పట్టించుకోని భట్టి

### ఇద్దరి మధ్యా తారాస్థాయిలో విభేదాలు

### బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు-పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూజ్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కమిషన్లతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వమే

### అధికారం పోవడంతో దిక్కుతోచని కేటీఆర్

### మండిపడ్డ మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని మంత్రి సీతక్క ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడని ఆమె మండిపడ్డారు. శుక్రవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ.. చెల్లి కవిత రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుందని అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ కమిషన్ల ప్రభుత్వం అన్నారు. కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క ఆరోపించారు. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది. ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

### రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

:తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియచేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు- పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. ఎందుకంటే, మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది. ఎంజీఎం నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ కళాశాల నుండి ఐఎంఏ హాల్ వరకు డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించి ఎంజీఎం జంక్షన్ ప్రధాన కూడలిలో ప్ల కార్డ్ లతో మానవహారం నిర్వహించారు.తరువాత ఐఎంఏ హాల్ నందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఐఎంఏ హాల్ నందు జరిగిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ డెంగ్యూ దినోత్సవం నినాదం "సమాజ భాగస్వామ్యంతో సత్వర నివారణ చర్యలు చేపట్టుట – పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టుట" ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని కోరారు. మరియు ఈ డెంగ్యూ వ్యాధికారక ఈడీస్ దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాధి సోకుతుందని, ఈ వ్యాధికారక దోమ మంచినీటిలో వృద్ధి చెందుతుందని కావున పరిసరాల పరిశుభ్రత పాటించడం మరియు ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడటం ద్వారా మరియు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం ద్వారా 90% వ్యాధిని అరికట్ట వచ్చని తెలిపారు. వ్యాధి ప్రభావిత ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు చేయడం ద్వారా డెంగ్యూ వ్యాధి మరణాలను అరికట్ట వచ్చని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన ప్రజారోగ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా అర్బన్ మలేరియా సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకొని డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలకే వెళ్లి చికిత్స పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆచార్య పతి, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్విని, జిల్లా మలేరియా అధికారి రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ ఏ ఎం ఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సదానందం, రాజశేఖర్,నర్సమ్మ, మధుకర్, నర్సింగ్ కళాశాల ట్యూటర్ స్వర్ణలత, సి సి నాగరాజు, వైద్య సిబ్బంది రాధాక్రిష్ణ, రత్నాకర్, కుమారస్వామి, చక్రపాణి, మసూద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, సిబ్బంది, సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

## సాంస్కృతిక సారథి కళాకారుడు పిన్నింటి రత్నం




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు బడి బాట కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి మండలంలో గల అయినాపూర్ గ్రామంలో బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రభుత్వ పాఠ శాలల్లో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కవి కళాకారుడు పిన్నింటి రత్నం తన పాటలతో విద్యార్థులను చైతన్యము పరుచరు. పాఠశాల ఉపాధ్యాయులు మేరుగు ఎల్లయ్య,సుజాత మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పిల్లలకు మెను ప్రకారం నాన్యమైన భోజన వసతి, ఉచితంగా దుస్తులు, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని అన్నారు. పాఠశాలల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# లావణ్యకు గణితంలో పీ.హెచ్.డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లై బీజగణిత పద్ధతి ఉపయోగించి వివిధ సమరూప బిందువు సమూహాలకు చెందిన అణువుల యొక్క అధిక నాణ్యత కంపన పౌన:పున్యాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సిమెట్రీ-అడాప్టెడ్ లై ఆల్జీబ్రాయిక్ పద్ధతుల ద్వారా అణువులలో వైబ్రేషనల్ స్పెక్ట్రాను మోడలింగ్ చేయడానికి ఒక కొత్త గణిత విధానాన్ని ఈ పరిశోధన అందించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ జె. విజయశేఖర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ లావణ్య శోధన సైద్ధాంతిక స్పెక్ట్రోస్కోపీలో గణనీయమైన పురోగతిని అందించడమే గాక, కంపన శక్తి స్థాయిలను అంచనా వేయడంలో మెరుగైన ఖచ్చితత్వం, గణన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశోధన లీనియర్, నాన్-లీనియర్, ఐసోటోపోలోగ్ నిర్మాణాలతో సహా విభిన్న పరమాణు వ్యవస్థలను అన్వేషిస్తుందన్నారు. ఇది వివిధ సిమెట్రీ పాయింట్ గ్రూపులలో మొట్టమొదటి క్రమబద్ధమైన అధ్యయనాన్ని సూచిస్తున్నట్టు తెలియజేశారు. డాక్టర్ లావణ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోము

## మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

**వరంగల్, అక్షిత బ్యూరో:**



మంత్రి గా తను వరంగల్లో కాలేజి నిర్మాణం శంకుస్థాపన సందర్భంగా గురువారం తాను చేసిన వ్యాఖ్యల మీద కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నరనీ,అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ పని చేయడానికి అయినా అప్పటి మంత్రులు పైసలు తీసుకునేవారని నేను మాట్లాడినా.అవి అక్షర సత్యం కూడా. ఆ మాటలకి నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నా. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రుల పనితీరును... వారు ప్రతి ఫైలుకు డబ్బులు తీసుకునే వారని నేను ఆ వ్యాఖ్యలు చేసిన... అది నిజమో కాదో వాళ్ళకి తెలుసని,అయితే కొంతమంది నా వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించడం సహేతుకం కాదని,తమ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన చేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తమ పెయిడ్ సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేసే కుట్ర చేస్తున్నారని,అందులో భాగంగానే ఆ వీడియోలో నా వ్యాఖ్యల్ని ముందు వెనక కొంత తీసేసి, మిగతా కొంత పార్ట్ ను కావాలనే హైలైట్ చేయడం వెనుక ఉన్న కుట్ర ఉన్నదని,తాను అన్నది కేవలం గత ప్రభుత్వంలో మంత్రులు పైసలు తీసుకొని పనిచేసేవారినీ,కానీ ఆ వ్యాఖ్యలను పెయిడ్ సోషల్ మీడియా వాళ్ళు ఎడిటింగ్ చేసిన మార్ఫింగ్ వీడియో చేసి రెండు రోజులుగా సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారనిఈ వీడియోను ఇలా సర్కులేట్ చేసి... మా కేబినెట్ సభ్యుల మధ్య గొడవ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరికాదు. మీ ఆశలు నెరవేరవని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులంతా అద్భుతంగా పనిచేస్తున్నారని. ప్రభుత్వానికి పనిచేసుడు తెలుసు. పరిపాలన చేయడం తెలుసని,బీ ఆర్ ఎస్ వాళ్ళకి సోషల్ మీడియాలో దొంగ ప్రచారం, తప్పుడు ప్రచారం ఎలా చేయడమో మాత్రమే తెలుసని.ఇటువంటి దుష్ప్రచారాలు ఇంకొకసారి చేస్తే ఎంత మాత్రం సహించేదిలేదని,ఇలా చేసే ఏ ఒక్కరిని వదిలి పెట్టేది లేదని అసలు మీ బీఆర్ఎస్ నేతల నిర్వాకం వల్లనే కదా మంత్రులకు డబ్బులు ఇస్తే తప్ప ఫైళ్లు క్లియర్ కావు అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని,కానీ మా కాంగ్రెస్ మంత్రులు అలా కాదుని,బీఆర్ఎస్ హయాంలో పైసలిస్తేనే పనులు జరిగేవని ఈ విషయం మీ హయంలో పని చేసిన మంత్రి నాయిని నరసింహారెడ్డి కేసీఆర్ మానస పుత్రిక ఆయన మిషన్ కాకతీయలో ఉన్న కమిషన్ బాగోతాన్ని కమిషన్ కాకతీయ అని సంబోధించి మీ అవినీతిని బయట పెట్టలేదా,ఇక దళిత బంధులో ప్రతి ఎమ్మెల్యే 30% కమిషన్ తీసుకుంటారని అప్పటి సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేల గురించి చెప్పలేదా, ఊర్ల మీద పడి ప్రజల రక్తాన్ని పిలిచారు కాబట్టే ప్రజలు మీకు ఎన్నికల్లో బుద్ధి చెప్పారనిఅయినా మీ బుద్ధి మారలేదు. ప్రతి అంశానికి వక్రభాష్యాలు చెబుతూ మీ వంకర బుద్ధిని బయట పెట్టుకుంటున్నారని,పద్ధతి మార్చుకోకపోతే అవినీతికి, అబద్ధాలకు పుట్టిన విష పురుగు బీఆర్ఎస్ ను ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

# మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా లేకపోతే మేమే సృష్టిస్తామంటున్న బల్దియా సిబ్బంది

## అసలే మూలిగే నక్క మీద తాటికాయ పద్దట్లు ఓ అరగంట వస్తున్న బల్దియ త్రాగునీరు ఆ నీటిని కూడా లింకు తెంపి రాకుంట చేస్తున్న సిబ్బంది

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పట్టింపులేని పాలకుల నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోతున్న నగర ప్రజలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి డివిజన్లో విలీన గ్రామాల్లో సైతం సేవకులు ఉద్యోగులు కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వేసవి సందర్భంగా రాష్ట్రం ప్రభుత్వం అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ప్రజలకు అందించాల్సిన సేవలు వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇన్చార్జ్ మంత్రి, జిల్లా మంత్రి స్థానిక శాసన సభ్యురాలు, జిల్లా కలెక్టర్, కమిషనర్, నగర మేయర్, ఉన్నతాధికారులు కలిసి అనేక రివ్యూ మీటింగ్లు పెడుతున్నారు. కానీ క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం సేవలు అందించడంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించి తమకు ఇష్టం వచ్చిన విధంగా ప్రజలతో వ్యవహరిస్తున్నారు. వేసవి సందర్భంగా మంచినీరు అరగంటసేపే వస్తుంది అక్కడక్కడ లీకులు ఉంటున్నాయి.ఆ లీకులు సరిచేసే పేరుమీద క్షేత్రస్థాయి సిబ్బంది లైన్మెన్ మరమ్మతు చేసేవారు ఇతర సిబ్బంది తామేమి చేస్తున్నాము తెలియక అవగాహన లేక పని రాక తాత్కాలిక సిబ్బంది చేత పనులు చేయిస్తూ లీకైన పైప్ లైన్ మరమ్మత్తు చేయకుండా మంచిగా వస్తున్న పైప్ లైన్లు పాడు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడం ఉన్నా కూడా మమ్మల్ని ఎవరు అంటారు మాకు ఎదురు ఎవరు అనే విధంగా వ్యవహరిస్తూ హిస్టారీతిన జనాలని ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ పై అధికారులు మేయర్ కమిషనర్ కు ఫిర్యాదులు చేసినప్పటికీ వారికి తమకి ఇష్టం వచ్చిన సమాధానం చెబుతూ తామేమి చేసిన చెల్లుతుందని పనిచేసే వారే లేరని తమకే అన్ని తెలుసునని పాలకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి సేవలో జవాబుదారితనం ఉండేటట్లు చూసి తాము చేస్తున్న సేవలు సక్రమంగా చేస్తున్నామా లేదా అనే విషయం ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన లేకపోవడంతో మంచినీటికి దోమల భారీ నుండి వీధి దీపాల నుండి ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు.క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న పొరపాట్లు సరిదిద్దుకునేలా ఉన్నతాధికారులు ప్రజాసేవకులు కృషి చేయాలి. క్షేత్రస్థాయి సిబ్బంది ఈ విషయాలపై ఎందుకిలా చేస్తున్నారని అడిగితే తాము ఇలాగే చేస్తామని తాము చేయకపోతే ఇంకెవరు ఇక్కడ పని చేయలేరని జవాబు ఇస్తూ ఎవరికి చెప్పినా మేము తప్ప ఇక్కడ ఎవరు పనిచేయలేరని తెగేసి చెబుతూ మీకు అవసరమైతే డబ్బులు ఇచ్చి పని చేయించుకోవాలని ప్రజలకు తెగేసి చెబుతున్నారు.



బల్దియా సేవలు దేవుడెరుగు కానీ ఉన్న కాస్త సేవలను ఊడబీకి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని లేకపోతే ప్రజలు తిరుగుబాటు చేయడం తప్పదని నష్టపోయిన బాధితులు తమ బాధ వెల్లబుచ్చుతున్నారు.



# పట్టణంకు స్వాగత తోరణం...!

## వేగవంతంగా సాగుతున్న

## పలు అభివృద్ధి పనులు...!!

## పట్టణ సుందరీకరణ పనుల పర్యవేక్షణ...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!


**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పట్టణ కేంద్రంలోని హన్మకొండ బై పాస్ రోడ్డు నందు స్వాగత తోరణం ఏర్పాటు పనులను, అలాగే హైదరాబాదు రోడ్డు, పెంబర్తి బై పాస్ లో జంక్షన్ అభివృద్ధి పనులను, అదే విధంగా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, సంబంధిత వివరాలపై ఆరా తీసి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం టీటీఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ

## -ప్రమోషన్లకి అడ్డుగా ఉన్న ఆడక్యసి రద్దు చేయాలి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కి అడ్డంకిగా ఉన్న ఆడక్యసి రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ నిర్వహించారు. శుక్రవారం నాడు హార్వెస్ట్ ఉన్నత పాఠశాల ఖమ్మం యందు భోజన విరామ సమయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆడక్యసి ని రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ 2004లో జారి చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 2 యందు ఆడక్యసి అనే పదమును చేర్చి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు మెరిట్ ఉన్నా కూడా రోస్టర్ పాయింట్లకు పరిమితం చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సర్వీస్ మొత్తం కూడా ప్రమోషన్స్ రాకుండా చేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసినారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా ఉన్న అడక్వసి అనే పదము వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినారు. ప్రమోషన్స్ యందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయం పైన నిరసన వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంతకాల సేకరణలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం యందు కార్యక్రమాన్ని నిర్వహించినామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో టిఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్య నాయక్ రాష్ట్ర కోశాధికారి శ్యామ్ లాల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి సీతారాములు జిల్లా కార్యదర్శి రమేష్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు దాసరి మహేంద్ర జిల్లా నాయకులు మోహన్ వీరన్న బావ్ సింగ్ వెంగళరావు శ్రీను బీమ్ సింగ్ లక్ష్మ రామారావు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పట్టణ మంచినీటి వ్యాపారీకరణకే 'అమృత్' పథకం

**మంచినీరు, మురుగునీటి సదుపాయం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'అమృత్' పథకాన్ని, దాని విషమ షరతులను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10,251 కోట్ల విలువగల 281 మంచినీరు, మురుగునీటి శుద్ధి పనులను కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (చామ్) పద్ధతిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చింది. ఈ మొత్తం నిధుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2470 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2490 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.590 కోట్లుగా తేల్చారు. మిగిలిన రూ.4701 కోట్ల నిధులు బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ద్వారా సమీకరిస్తారు. రాష్ట్రంలో మొత్తం 33 పట్టణాలు, నగరాలు అమృత్ పథకాలలో ఉన్నాయి. ఇందులో మిలియన్ ప్లస్ నగరాలుగా విశాఖపట్నం, విజయవాడలు ఉన్నాయి. అమరావతిని కూడా ఈ పథకంలో చేర్చారు.**



ఈ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 1056 కోట్లు మాత్రమే ఈ పథకం కింద ఆంధ్ర రాష్ట్రానికి నిధులు ఇచ్చింది. గత వైసిపి ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. అందువల్ల అమృత్ నిధులు కోల్పోకుండా కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం గొప్పగా చెపుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం అమృత్ కింద చేపడుతున్న 281 నీటి ప్రాజెక్టులకు ఎక్కువ భాగం కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యంతో ప్రాజెక్టులు చేపట్టటం) కింద సమీకరించడానికి పూనుకున్నది. ఈ మోడల్‌లో నిధులు సమీకరించడంతోపాటు పెద్ద ప్రాజెక్టుల మంచినీరు, మురుగునీటి పారుదల నిర్మాణం, నిర్వహణను కూడా ప్రైవేట్ వారికి అప్పజెప్పనున్నారు. ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్రంలో మంచినీటి నిర్వహణలో ఈ పద్ధతి అమలులోకి రాలేదు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ (అటల్ పునరుద్ధరణ మరియు పట్టణాల రూపాంతరీకరణ మిషన్) పథకాన్ని దేశవ్యాప్తంగా 500 నగరాల్లో అమలు చేయడానికి జూన్ 2015న ప్రారంభించారు. 2015-20 మధ్య ఐదేళ్ల కాలంలో రూ.50 వేల కోట్ల నిధులతో ప్రతిపాదించారు. ఆ తరువాత అమృత్2 పేర అక్టోబర్ 2021 నుండి 2026 వరకు రెండో దశగా కొనసాగిస్తున్నారు. ఈ ఐదేళ్లలో రూ.2,77,000 కోట్ల నిధులు ఖర్చు చేయాలని ఇందులో రూ.76760 కోట్లు కేంద్ర ప్రభుత్వ వాటాగా%ా%మిగిలింది రాష్ట్రాలు, స్థానిక సంస్థలు భరించాలి.మంచినీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, వరద నీటి ప్రవాహ కాలువలు, రవాణా, ఉద్యాన వనాలు వంటివి ఈ పథకంలో ఉన్నాయి. ఈ పథకంలోని నిధులన్నీ సంస్కరణలతో ముడిపెట్టి ఇచ్చేవే. తప్పనిసరిగా పట్టణ రంగంలో 11 రకాల సంస్కరణలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం పౌరసేవల బాధ్యత నుండి క్రమేణా వైదొలగి ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయాలి. అలాగే చేపడుతున్న పనుల్లో కనీసం 10 శాతం ప్రాజెక్టులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)లో చేపట్టాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు వాటాలు మినహా మిగిలిన 50 శాతం బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుండి నిధులు సేకరించాలని నిబంధనలు విధించింది. ఒకవేళ మొత్తం నీటి ప్రాజెక్ట్‌ను ప్రైవేట్ వారికి ఇస్తే ప్రాజెక్ట్ వ్యయంలో 40 శాతం కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల వయబులిటీ గ్యాప్ నిధి కింద వడ్డీ లేని రుణాన్ని రాష్ట్రానికి ఇస్తుంది. ఒకవేళ చిన్న నగరాలు, పట్టణాల్లో స్థానిక సంస్థలే మౌలిక సదుపాయాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులను వినియోగదారుల నుండి పూర్తిగా రాబట్టాలి. ఉదాహరణకు మంచినీటి సరఫరాలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులు అంటే నీటి సరఫరా శాఖలోని ఉద్యోగుల జీతభత్యాలు, నీటి సరఫరాకి అయ్యే విద్యుత్, పంపుసెట్లు, మోటార్ రిపేర్లు, పైపులైన్ల నిర్వహణ, పాత వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటయ్యే ఖర్చుతో పాటు నీటి ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకొచ్చిన అప్పులపై వడ్డీలు మొదలగు వాటిని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద లెక్కించాల్సి ఉంటుంది. వీటికి సమానంగా నీటి చార్జీలు నిర్ణయించాలి. పేదలకు, మురికివాడల్లోని పౌరులకు ఉచితంగా మంచినీరు సరఫరా చేయకూడదు. అయితే ఇప్పటివరకు ఈ పథకంలో రూ.83,357 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రజలమీద వివిధ రకాల భారాలు మోపాల్సి రావడంతో, కొన్ని ప్రాజెక్ట్‌లు ప్రైవేట్ సంస్థలకు కట్టబెటాల్సి రావడంతో కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమలు నత్తనడకన సాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు సంస్కరణలు అమలు చేయకుండా సొంత నిధుల ద్వారానే కేంద్ర నిధులు పరిమిత స్థాయిలో పొందుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమృత్ పథకం షరతులను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు పూనుకుంది. ఈ పథకం ప్రారంభంలోనే అనగా 2015 లోనే చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే అమృత్ పథకాన్ని అమలు చేసేందుకు కేంద్రంతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి చార్జీలు పెంచుతూ 2018లో జీవో నెంబర్ 159ని విడుదల చేశారు. నెలవారీ నీటి చార్జీలే కాకుండా కొళాయి కనెక్షన్ డొనేషన్లు కూడా భారీగా పెంచింది. మురుగునీటి కనెక్షన్లపై చార్జీలు విధించారు. అలాగే రాష్ట్ర నూతన నీటి చార్జీల విధాన పత్రాన్ని విడుదల చేసింది. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం, 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ జీవోను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ జీవో అమలుకు పూనుకోలేదు.ఇప్పుడు తిరిగి ఆ జీవో అమలు లేదా అలాంటి మరో కొత్త జీవో విడుదల చేయనున్నారు. ఎందుకంటే 'అమృత్' నిధులు పొందాలంటే నీటి చార్జీలు పెంచటం, కనీసం మంచి నీటి నిర్వహణకయ్యే ఖర్చును పూర్తిగా వినియోగదారుల నుండి రాబట్టడం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. ఇప్పటి వరకు మంచి నీటి చార్జీలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ సంస్థల్లో ఒకే విధంగా లేవు. మున్సిపల్, నగరపాలక సంస్థలు నీటి కనెక్షన్ డిపాజిట్ల రేట్లు నిర్ణయించుకుంటున్నాయి. నీటి చార్జీలు పెంచాలని భావిస్తే ముందుగా మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయించిన రేట్ల ముసాయిదాను అభిప్రాయాలు, అభ్యంతరాల కోసం ప్రజల ముందుంచుతారు. ప్రజల అభ్యంతరాల అనంతరం తిరిగి మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి చివరిగా చార్జీల పెంపుపై నిర్ణయం చేస్తారు. తరువాత జిల్లా గెజిట్లో ప్రచురిస్తారు. ఈ విధానం అమృత పథకంలో ఉన్న రాష్ట్రాలు కొనసాగటానికి వీలు ఉండదు.

## ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కార్యకర్తలను,నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. హనుమకొండ రామ్ నగర్ లోనీ తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖకి విన్నవించారు. పలువురు అధికారులు సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరు ధైర్యపడవలసిన అవసరం లేదని బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి భరోసానిచ్చారు.

## ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిది లో తాళం పగలగొట్టి చోరీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీ గణపతి కాలనీ కి చెందిన తుప్పరి కరుణాకర్, కూరగాయల వ్యాపారి, గురువారం సాయంత్రం తన ఇంటికి తాళం వేసి తన చెల్లి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళం గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో దాచిన రూ 3 లక్షలు నగదు చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు.



# త్రిపురవరం గ్రామంలో అక్రమంగా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి

### చెరువు మట్టిని గ్రామంలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరిన గ్రామస్తులు





**అక్షిత న్యూస్ అనంతగిరి**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు . రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు. గ్రామం నుండి మట్టిని తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి

## సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్‌సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ %జం% ఆర్‌సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్‌సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే. కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి. రేపు కేకేఆర్, ఆర్‌సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళుతుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్‌సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి. ంగా, ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్ లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సీజవంగా నిలుపుకుంటుంది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్‌సీబీ %జం% కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.



# ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..

**అక్షిత ప్రతినిధి :**

ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు.జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది.ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.

# రాష్ట్రానికి మరో గట్టి ఎదురుదెబ్బ..

### సెమీకండక్టర్ల ప్లాంట్ హుళక్కే?
### తాజాగా యూపీలో
### ఏర్పాటు చేస్తున్న ఫాక్స్‌కాన్
### ఇప్పటికే రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిన రెండు కంపెనీలు

**హైదరాబాద్,**

రాష్ట్రానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన ఒక్కో సంస్థ ఇక్కడి అమడదూరంగా వెళ్లిపోతున్నాయి. దీంతో చిప్‌ల తయారీ పరిశ్రమ ఇక్కడికి రావడం ఎండమావిగానే కనిపిస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇక్కడ ఏర్పాటు చేయలేమని భావించి ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయి. ఇప్పటివరకు దేశంలో ఆరు సెమీకండక్టర్ యూనిట్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా..అందులో మన రాష్ట్రానికి చోటు లేకపోవడం విశేషం. నాలుగు యూనిట్లు గుజరాత్‌లో ఏర్పాటు కానుండగా, ఒకటి అస్సాం, మరొకటి ఉత్తరప్రదేశ్‌కు తరలిపోయింది.


ఇక్కడ యూనిట్ ఏర్పాటునకు అవసరమైన పర్యావరణ పరిస్థితులు పుష్కలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి గుడ్‌బై పలుకుతున్నాయి. ఇదేక్రమంలో హెచ్‌సీఎల్, ఫాక్స్‌కాన్ సంయుక్త భాగస్వామ్యంలో రూ.3,706 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్‌లో చిప్‌ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. వచ్చే రెండేండ్లలో అందుబాటులోకిరానున్న ఈ యూనిట్‌లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్, పీసీల కోసం డిస్‌ప్లే డ్రైవ్ చిప్‌లు తయారుకానున్నాయి. తాజా చిప్ యూనిట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మన రాష్ట్రంలో సెమీకండక్టర్ల పరిశ్రమ భవితవ్యంపై సర్వత్రా చర్చ మొదలైంది. దీనికి కారణం లేకపోలేదు. ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా మారిన హైదరాబాద్‌ను సెమీకండక్టర్ల తయారీలోనూ అభివృద్ధి చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషిచేసింది. ఇప్పటికే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీల ఏర్పాటు ద్వారా మన రాష్ట్రంలో సెమీకండక్టర్ల పరిశ్రమకు అవసరమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటైంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ విశేష కృషితో కార్నింగ్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్, కేన్స్ సెమికాన్ కంపెనీలు రాష్ట్రంలో సెమీకండక్టర్ల యూనిట్లు స్థాపించేందుకు ముందుకొ చ్చాయి. ఈలోగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కార్నింగ్ తమిళనాడుకు, కేన్స్ సెమికాన్ గుజరాత్‌కు తరలివెళ్లిపోయింది.

## సెమీకండక్టర్లకు గిరాకీ..

సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్తపుంతలు తొక్కుతున్న వేళ సెమీకండక్టర్ల పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గిరాకీ అంతాఇంతా కాదు. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక అవసరాలు, విమానయాన రంగం తదితర వాటిల్లో చిప్‌ల వినియోగం రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నది. ఇందులో భాగంగా దిగుమతులను తగ్గించి దేశంలోనే సెమీకండర్ల తయారీని ప్రోత్సహించేందుకు ఇండియా సెమీకండక్టర్ మిషన్(ఐఎస్ఎం)ను ఏర్పాటు చేసింది.

## రాష్ట్రానికి రావడానికి జంకుతున్న కంపెనీలు

సెమీకండక్టర్ యూనిట్ల స్థాపనకు రాష్ట్రంలో పుష్కలమైన వనరులు ఉన్నప్పటికీ కంపెనీలు ముందుకు రాకపోవడంపట్ల పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అనేక ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సేవలను అందిస్తున్నప్పటికీ.. సెమీకండక్టర్ల యూనిట్ ఏర్పాటు చేయడానికి ముందుకురావడం లేదు. వీటిలో అమెరికాకు చెందిన ఇంటెల్, క్వాల్కమ్, మైక్రోచిప్ టెక్నాలజీ ఇంక్.. అలాగే, జర్మనీకి చెందిన ఇన్ఫినియస్ టెక్నాలజీ, టెస్సోల్, మైక్రాస్ టెక్నాలజీ, మోస్‌చిప్, మిరాఫ్రా టెక్నాలజీ, ఏఎండీలు ఉన్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## డౌన్ ట్రెండ్‌లో బంగారం..

### క్రమేణా తగ్గుముఖం పడుతున్న గోల్డ్ ధరలు
### రెండు రోజుల్లో రూ.2,450 పతనం
### హైదరాబాద్‌లో స్వచ్ఛమైన పుత్తడి తులం రూ.93,930
### రూ.86,100 పలుకుతున్న 22 క్యారెట్ పసిడి విలువ
### గోల్డ్ మార్కెట్ రివర్స్ గేర్ తీసుకున్నది.

**న్యూఢిల్లీ,**

దేశీయ మార్కెట్‌లో బంగారానికి గిరాకీ సన్నగిల్లిందా? అంటే.. అవునన్నట్టుగానే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతకొద్దిరోజులుగా పసిడి ధరలు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతుండటమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజుల్లోనే పుత్తడి రేటు దాదాపు రెండున్నర వేల రూపాయలు పడిపోయింది. గురువారం 24 క్యారెట్ తులం విలువ రూ.1,800 దిగజారి రూ.95,050కి పరిమితమైంది. బుధవారం కూడా రూ.650 క్షీణించగా, సోమవారమైతే ఏకంగా రూ.3,400 పతనం కావడం గమనార్హం.

## హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు దిగొస్తున్నాయి. గురువారం 24 క్యారెట్ తులం రేటు రూ.2,130 తగ్గి రూ.93,930గా నమోదైంది. 22 క్యారెట్ 10 గ్రాముల విలువ రూ.1,950 పడిపోయి రూ.86,100గా ఉన్నది. అయితే ధరల్లో స్థిరత్వం లోపించడం.. కొనుగోలుదారులను వేచిచూసే ధోరణిలోకి నెడుతున్నదని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. మార్కెట్‌లో ఈ ఒడిదొడుకులు తగ్గితే వ్యాపారం తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత నెల ఏప్రిల్ 22న దేశీయంగా పసిడి ధర ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం 24 క్యారెట్ రూ.1,01,600 పలికిన సంగతి విదితమే.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు.తెలుసుకున్నారు.అనంతరం బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు,లబ్దిదారులను, సంబంధిత ప్రభుత్వ అధికారుల ముందు వారి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపరని లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.బహుదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో పేద ప్రజల దగ్గర నుండి పైసలు వాసులు చెయ్యడన్ని సొసైటీ సభ్యులను తీవ్రంగా ఖండించారు.డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న త్రాగునీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుండి వచ్చిన నోటీసుల వల్ల ఆందోళన చెందోద్దని ఆ నోటీసులకు రిప్లై లెటర్ రాసి సంబంధిత అధికారుల ఇవ్వాలని సూచించారు.పేద ప్రజలపై మళ్ళీ ఇలాంటివి పునరావృతం చేస్తే సాహించేది లేదన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సాదు యాదవ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, బహదూర్ పల్లి సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు..ఎస్ఐ నీరేష్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని చెరువు కట్టపై కొట్టుకున్న కేసులో ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు చేర్యాల ఎస్ఐ నిరేష్ తెలిపారు. కేసు పరిశోధనలో భాగంగా కేసు నమోదైన 17 మందిని శుక్రవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి పెద్దల సమక్షంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇస్తే ఈరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని హెచ్చరించారు. కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత 17 మందిని సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## భారీగా నకిలీ పత్తివిత్తనాలు పట్టివేత

### అంగడి రాయచూరు గ్రామంలో అధికారిణి తనిఖీ నిర్వహించగా పట్టుబడ్డ నకిలీ పత్తి విత్తనాలు..

### విక్రయదారులపై కేసునమోదు

### అక్రమ విక్రయ దారులపై కేసునమోదు చేసినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి

### ఎస్సై సత్యనారాయణ వెల్లడి

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

20 క్వింటాళ్ళ నకిలీ పత్తివిత్తనాలు పట్టివేసి,అక్రమ విక్రయ దారులపై కేసునమోదు చేసినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి లు తెలిపారు. కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణి జి.తులసి తన సిబ్బందితో కలిసి అంగడిరాయిచూరు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా నకిలీ పత్తివిత్తనాలు పట్టుబడ్డట్లు వారు పేర్కొన్నారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన ఈ.కొండప్ప నాయుడు,నారాయణ పేట్ జిల్లా లోని కొత్తపల్లి మండలానికి చెందిన ఎం. వెంకటయ్య లు అంగడిరాయిచూరు గ్రామానికి చెందిన ఎం.పెద్దమల్లప్ప ఇంట్లో 35 బస్తాల నకిలీ పత్తివిత్తనాలు నిల్వ ఉంచినట్లు వ్యవసాయ




అధికారిణి ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది తో వెళ్ళి నిల్వ ఉంచిన నకిలీ పత్తివిత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. నిల్వ ఉంచిన 35 ప్లాస్టిక్ బస్తాలలో 20 క్వింటాళ్ళ విత్తనాలు ఉన్నాయని, వీటి విలువ సుమారు 40లక్షల రూపాయలు ఉన్నట్లు తెలిపారు. నిల్వ ఉంచిన బస్తలపై ప్రభుత్వ అనుమతి గాని, ముద్రణ తేదీ, వాడుక సమయం లాంటి ఎలాంటి సమాచారం లేనందున నకిలీ విత్తనాలు గా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ నకిలీ పత్తివిత్తనాల అమ్మకానికి పాల్పడిన కొండప్ప నాయుడు, వెంకటయ్య లపై పలు సెక్షన్ల కింద కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.



# చేర్యాల ప్రాంత అభివృద్ధికై సీపీఐ రాజీలేని పోరాటం

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**




చేర్యాల ప్రాంత అభివృద్ధికి, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సిపిఐ రాజులేని పోరాటం నిర్వహిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ వీరన్నపేట గ్రామ శాఖ 2వ మహాసభ సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సీపీఐ జెండాను పొన్నబోయిన శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం సీనియర్ నాయకుడు దండబోయిన వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గంగా, తాలూకా కేంద్రంగా ఉండి నేడు అస్తిత్వాన్ని కోల్పోయిందని, అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈప్రాంతాన్ని పట్టించుకోలేదని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి చేర్యాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. చుంచనకోట వయా వీరన్నపేట మీదుగా జనగామ రాజీవ్ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, చేర్యాలలో సమీకృత భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని పలు సమస్యలపై ఈ సభలో తీర్మానం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాస పథకాలను నిరుపేదలను గుర్తించి పారదర్శకంగా ఫలాలు అందించాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, పొన్నబోయిన మహేందర్, నంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో సర్కారు బడి బాట ర్యాలీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ నందు ప్రతిశుక్రవారం బడి బాట ముందస్తు కార్యాచరణ లో భాగం గా ఆవాస ప్రాంతంలో బడి బాట ర్యాలీ నిర్వహిస్తూ సర్కారు బడులలో చదివించండి మీ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపండి. ప్రభుత్వ బడి - అమ్మ ఒడి . ప్రభుత్వ పాఠశాలలు - మీ పిల్లల జీవితానికి పునాదులు నినాదాలతో మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల పిల్లల కోసం ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు తెలియజేయడం జరిగింది. అనంతరం సమ్మర్ క్యాంప్ లో భాగం గా టెక్ మహీంద్రా సాఫ్ట్వేర్ ఉద్యోగులు పిల్లలకు బోధనభ్యసన సామగ్రి తయారీ, పిల్లల తో ఆనందకర ఆటలు, మ్యాప్ పాయింటింగ్, తో అభ్యసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు , సీనియర్ టీచర్ ఎస్.బాలామణి , ఇన్స్ట్రక్టర్ శ్రీను,రాములు, ఆయాలు సుశీలమ్మ, సువర్ణ, యశోద , సాఫ్ట్వేర్ ఉద్యోగులు ధరణి, అమృత, హారిక, పూజిత లు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి...!

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం, జిల్లాలోని గానుగుపహాడ్, అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కాంటా కొరకు బస్తాలలో ధాన్యాన్ని నింపుతున్న తీరును, ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో నమోదు చేసే రైతుల ధాన్యం కొనుగోళ్ల వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఎప్పటికప్పుడు కొనుగోళ్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు.అదే విధంగా ధాన్యాన్ని కేంద్రంలో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకుండా, తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సజావుగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లలో అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని, కాంటాలో తేడాలు రావొద్దని, ఎటువంటి అలసత్వం వహించరాదని, తాడిపత్రిలు, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీసీఓ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు టెంట్ హౌస్ సామాగ్రి అందించిన...! ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డి ...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేటమండలంలోని కేసిరెడ్డి పల్లి హనుమాన్ టెంపుల్ లో... మాలాధారణ వేసుకున్న భక్తులకి వంటలు వండుకోవడానికి... వంట పాత్రలను సామాజిక సేవకర్త ఉమ్మడి జితేందర్ రెడ్డి చైతన్యాలు అందించారు... మన ఊరు మన గుడి అంటూ, దైవ భక్తి చాటుకోవడంతో వారిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాపర్తి హరిప్రసాద్, చల్ల అనిల్, ఆలయ కమిటీ సభ్యులు, యాసరేని శ్రీనివాస్, నీల బాపిరాజు, దామెర నాగరాజు, బల్నే శంకరయ్య, కుందారపు రాజమౌళి, నర్రా అంజిరెడ్డి, జక్కుల నవీన్, వద్దుల అంబాదాసు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పెద్దన్నల ఆర్థిక సాయం... అందించిన... కోడూరు శివకుమార్ గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేటబచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పట్నం శెట్టి కుమారస్వామి రేణుక గార్ల కూతురు భార్గవి సోమరాజు గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి... పెళ్లి కానుకగా 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్... ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో కోపురపు సిద్ధారెడ్డి, ఉమ్మంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ, ఏంటే ప్రభాకర్, పట్నం శెట్టి భద్రయ్య, ఏనుగుల రమేష్, పట్నం శెట్టి సిద్దిరాజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కి దరఖాస్తు చేసిన బెంజారపు రమేష్ గౌడ్

**సూర్యపేట, అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి పదవి ని తనకు కేటాయించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థా గత నిర్మాణంలో భాగంగా పట్టణ విస్తృత స్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు మురళి నాయక్, జిల్లా సహ పరిశీలకులు చత్రు రావు లకు టీపీసీసీ ఓబీసీ విభాగం కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శుక్రవారం దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, ఓబిసి పట్టణ ప్రెసిడెంట్ గా ఓబీసీ జిల్లా వై ఎస్ ప్రెసిడెంట్ గా, రెండో పర్యాయం పిసిసి ఓబీసీ భాగం రాష్ట్ర కోఆర్డినేటర్ గా కొనసాగుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని కావున కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా తనను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేనారెడ్డి,పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర వైస్ ఛైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.


## సరస్వతిదేవికి ఘనంగా అభిషేకం

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవనామేశ్వరస్వామిదేవాలయంలో శుక్రవారం మూల నక్షత్రం, సంకటహర చతుర్థి సందర్భంగాశ్రీసరస్వతిఅమ్మవారికి ఘనంగా అభిషేకం చేశారు. అనంతరం శ్రీ చక్ర దేవతకు మహిళా భక్తులచే కుంకుమపూజచేసినీరాజనమంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, మహిళా భక్తులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# ఆనంద్ దేవరకొండ కొత్త చిత్రం

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. ఆదిత్యహాసన్ దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మిస్తున్నాయి. వైష్ణవి చైతన్య కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర కథానాయిక రష్మిక మందన్న క్లాప్‌నివ్వగా, శివాజీ కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు వెంకీ అట్లూరి స్క్రిప్ట్‌నందించారు. అందమైన ప్రేమకథా చిత్రమిదని, ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని, జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని మేకర్స్ తెలిపారు. '90%ం%' వెబ్‌సిరీస్‌తో దర్శకుడు ఆదిత్య హాసన్ మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు. ఆ కథకు కొనసాగింపుగానే తాజా సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని సమాచారం. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.



# భారతీయ సినిమా పితామహుడిగా?

ఇప్పటివరకూ మాస్ పాత్రలతో మెప్పించిన అగ్ర హీరో ఎన్టీఆర్.. తొలిసారి ఓ సమాంతర చిత్రంలో నటించనున్నట్టు తెలుస్తున్నది. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే పాత్రలో ఆయన కనిపించనున్నారట. ఈ వార్త బాలీవుడ్ మీడియాలో బలంగానే వినిపిస్తున్నది. రెండేళ్ల క్రితం అగ్ర దర్శకుడు రాజమౌళి.. తన సమర్పణలో 'మేడ్ ఇన్ ఇండియా' అనే బహు భాషా చిత్రం రూపొందనున్నదనీ, ఈ సినిమాను వరుణ్ గుప్తాతో కలిసి తన తనయుడు కార్తికేయ నిర్మిస్తారని, నితిన్ కక్కర్ దర్శకత్వం వహిస్తారని తెలిపారు. భారతీయ సినిమా గొప్పతనం ప్రపంచానికి తెలిసేలా రూపొందే ఈ సినిమాలో 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా' దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా కీలకంగా ఉంటుందట. ఆ పాత్రనే ఎన్టీఆర్ పోషించనున్నారట. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని బాలీవుడ్ మీడియాలో కథనాలు





# అభిమాని కథ.. ఆంధ్ర కింగ్ తాలూకా

రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న 22వ చిత్రానికి 'ఆంధ్ర కింగ్ తాలూకా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఉపేంద్ర ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. గురువారం హీరో రామ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో హీరో రామ్.. టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించారు. సినిమా రిలీజ్ రోజు తన అభిమాన హీరో ట్కస్టైల్‌ని అనుకరిస్తూ థియేటర్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రామ్%ౌ%'ఆంధ్రాకింగ్ ఫ్యాన్స్ తాలూకా..' అంటూ యాభై టిక్కెట్లు అడుగుతాడు. వెంటనే మేనేజర్ టిక్కెట్లు ఇస్తాడు. దాంతో తను ఫ్యాన్స్‌తో కలిసి సంబరాలు చేసుకుంటాడు. అభిమాని పాత్రలో రామ్ సరికొత్త మేకోవర్‌తో కనిపించారు. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ నుని, సంగీతం: వివేక్-మెర్విన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్.



# అంతా విచిత్రంగా చూస్తే, ఆమె మాత్రం..

సినిమారంగంలో రాణించాలనే కోరిక బలంగా ఉన్నా.. ఆ విషయంలో తల్లిదండ్రులు ప్రోత్సహం మాత్రం తెలుగమ్మాయిలకు అరుదే. కాస్టింగ్ కౌచ్ అనేది అన్ని రంగాల్లోనూ ఉంది. అయితే సినిమా రంగం అనేసరికి భూతద్దంలో చూడటం సమాజానికి పరిపాటైపోయింది. యాక్ట్రస్‌గా రాణించే విషయంలో తెలుగమ్మాయిలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కరువవ్వడానికి అదికూడా ఓ కారణం. ఈ విషయంలో తనది మాత్రం భిన్నమైన అనుభవమని అంటున్నది అచ్చతెలుగు అందం రీతూవర్మ. 'మా ఇంట్లో అందరూ ఇంజనీర్లూ, డాక్టర్లే. మా అమ్మ అయితే.. సొంతంగా స్కూల్ రన్ చేస్తున్నారు. నాకేమో చిన్నప్పట్నుంచీ యాక్టింగ్ అంటే ఇంట్రస్ట్. ఈ విషయం ఇంట్లో చెప్పినప్పుడు అంతా నన్ను విచిత్రంగా చూశారు. కానీ అమ్మ మాత్రం 'వెళ్లు.. ఓ ప్రయత్నం చేయ్' అంటూ ప్రోత్సహించారు. అమ్మకు నాపై ఉన్న నమ్మకం అలాంటిది. కెరీర్ తొలినాళ్లలో చిన్నచిన్న పాత్రలు చేస్తున్నప్పుడు కూడా అమ్మ నన్ను తప్పు పట్టలేదు. నిజంగా ఆమె సహకారం వల్లే ఈ రోజు హీరోయిన్ స్థాయికి చేరుకోగలిగా. అమ్మ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకుంటూ వస్తున్నా. ఇండస్ట్రీలో జరిగే ప్రతి విషయాన్నీ అమ్మతో పంచుకుంటా. సమస్యలెదురైతే వాటిని కూడా అమ్మతోనే షేర్ చేసుకుంటా. వాటికి వెంటనే అమ్మ పరిష్కారం చెప్పేస్తుంది. అమ్మ వృత్తి రీత్యా ఎంత బిజీగా ఉన్నా.. నాకు మాత్రం ఏ లోటూ రానివ్వదు.' అని చెప్పుకొచ్చింది అందాలభామ రీతూవర్మ.



# చియాన్ విక్రమ్?

బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్ చిత్రాల తర్వాత ప్రపంచ ప్రఖ్యాత దర్శకుల జాబితాలో చేరారు రాజమౌళి. ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ 29'పై ప్రపంచవ్యాప్తంగా అంచనాలున్నాయి. ఈ ప్రస్టేజియస్ పాన్ ఇండియా సినిమాలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం కానున్నారట. ఇటీవలే విక్రమ్‌కి రాజమౌళి కథ వినిపించారట.ఆయన కూడా రాజమౌళి సినిమాలో నటించేందుకు ఉత్సాహం చూపిస్తున్నట్టు తెలుస్తున్నది.అమేజాన్ అడవుల నేపథ్యంలో నిధి అన్వేషణే ప్రధానాంశంగా రూపొందనున్న ఈ సినిమాలో విక్రమ్ పాత్ర చాలా కీలకంగా ఉండబోతున్నదని సమాచారం. ప్రఖ్యాత భారతీయ నటులతోపాటు, హాలీవుడ్‌కి చెందిన నటులు కూడా భాగమవుతున్న ఈ సినిమాకు మాటలు: దేవకట్టా, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: కె.ఎల్.నారాయణ, నిర్మాణం: దుర్గా ఆర్ట్స్.

# ఫ్యూచర్ సిటీకి అండర్ గ్రౌండ్ విద్యుత్

**వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్**

**డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం**

**ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి**

**ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్**

**స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టీకరణ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లుంది

**కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ చామల**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. సైకో రాము కల్లు తాగిన కోతిలా మాట్లాడుతున్నారని.. రామప్పగుడి దగ్గర అత్యుత్సాహంతో ఎవరో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల కాళ్లు కడిగి ఉండవచ్చునని, దానికి తెలంగాణ మహిళల



ఆత్మ గౌరవం ఏమైందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ట్విట్ చేశారని మండిపడ్డారు. పదేళ్లు వాళ్ల ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప ఏ ఇంటి ఆడబిడ్డ గురించి మాట్లాడలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు కేటీఆర్ మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లతో కాళ్లు కడిగించుకున్న దౌర్భాగ్య పరిస్థితి మీదని.. జనాన్ని తప్పుదోవ పట్టించాలని కేటీ-ఆర్ రోజు ఎదో ఒకటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తుంటే.. కేటీఆర్ డిస్టర్బ్ చేస్తున్నారని, గతంలో దండుకున్న వందల కోట్ల రూపాయలతో కొన్ని యూట్యూబ్ చానల్స్‌తో.. మార్ఫింగ్ వీడియోలతో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. మంత్రి కొండా సురేఖ ఏ సందర్భంలో మాట్లాడారో దానికి ఆమె సమాధానం చెబుతారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# పిల్లలమర్రిలో అందాల అతివలు







**మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

7 శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ బృందం శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. మొదట శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు. తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి



**నేటి నుండి కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి జాతర**

**వేలాదిగా తరలి రానున్న భక్తులు**

**ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు**

**మిర్యాలగూడ /దామరచర్ల, మే 16 అక్షిత ప్రతినిధి :**

గిరిజనుల ఆరాధ్య దైవంగా, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న మండలంలోని కల్లెపల్లిలో వేంచేసియున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరను ఈనెల 17 నుండి 19 వరకు నిర్వహించేందుకు అధికారులు, ఆలయ కమిటీ ముమ్మర ఏర్పాట్లు చేశారు. ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా నిర్వహించే జాతర కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ నుండి దేవాలయం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే జాతర ను గిరిజన సాంప్రదాయం ప్రకారమే కాకుండా, ఆగమ వైదిక శాస్త్ర నిబంధన అనుసరించి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 17న వైశాఖ బహుళ పంచమి సందర్భంగా విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనంతో కార్యక్రమాలు మొదలుపెట్టి సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయం నుండి కల్లేపల్లి వరకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, 18న అమ్మవారికి అభిషేకాలు, బోనాల సమర్పణ చండీ, రుద్రహోమాలు, 19న గ్రామోత్సవ ఊరేగింపుతో జాతర మహోత్సవం పూర్తవుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. రెండేళ్లకోసారి జరిగే అమ్మవారి జాతరను ప్రజలు దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ దస్రునాయక్, అజ్మీర బొజ్యా, ధీరావత్ బహదూర్, భూక్య జాను, వాంకుడోతు మంగ్య, ధీరవద్ కిషన్, అమ్మ, మంగ్త, సైదా నాయక్, గంటెపంగు చిన్న సైదులు, సుధాకర్, మాలు, పందిర్ల లక్ష్మమ్మ, బాలు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

సమ్మె...జూలై 9కి వాయిదా



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 17 మే 2025 పేజీలు : 8

# గత రబీ కంటే 160 శాతం అదనం

ధాన్యం కొనుగోలులో రికార్డు
కలెక్టర్ ఇలా త్రిపాఠి





వార్త 3లో



## ఘనంగా శ్రీసాయిదత్త ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

వార్త 8లో



## మాదకద్రవ్యాల మాయలో ఉంటే యువత భవిష్యత్ ఆగం

వార్త 8లో

## భవిత కేంద్రంలో సకల సదుపాయాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో

## ఆడపడుచుల ఆత్మగౌరవానికి మచ్చ

మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన, సిపిఐ నేత బంటు




వార్త 2లో



## టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి

వార్త 8లో

# భవిత కేంద్రంలో సకల సదుపాయాలు





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో ఉన్నప్రాథమిక పాఠశాలను సందర్శించి పక్కనే ఉన్న గదిలో భవిత కేంద్రం ఏర్పాటుకు పరిశీలించారు. అవసరమైతే అదనపు గదిని నిర్మించాలని, ఈ కేంద్రంలో ఫ్రెండ్లీ టాయిలెట్, ర్యాంప్, రైలింగ్, తాగునీరు, వినియోగించుకొనే నీరు, ఫర్నిచర్, కృత్యాధార పద్ధతిపై విద్యార్థులకు నేర్పించేందుకు ప్రణాళికతో సహా అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రతి రోజు 3 లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. కాగా ప్రస్తుతం కేంద్రంలో 2 లారీలు పనిచేస్తున్నాయి. కేంద్రానికొచ్చిన ధాన్యంలో తాలు,తరుగును గమనించిన జిల్లా కలెక్టర్ నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకు రావాలని రైతులతో ,తద్వారా మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. తాలు,తరుగును తొలగించేందుకు తూర్పారబట్టే యంత్రాలు ఇవ్వడం జరిగిందని, వాటిని వాడుకోవాలన్నారు. నల్గొండ ఆర్ డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్,డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, డిఈఓ బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవానికి మచ్చ

### మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన, సిపిఐ నేత బంటు



**మిర్యాలగూడ, మే 16 అక్షిత ప్రతినిధి :**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అఖిల భారత మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందని వారన్నారు నేటికీ దేశంలో మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప అరికట్టాలని ఆలోచన చేయకపోవడం చాలా విడ్డూరమని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల పేరుతో సుందరాంగులందరిని పిలిపించి తెలంగాణ వంటకాలు, తెలంగాణలో ఉన్న పుణ్యక్షేత్రాలను తెలంగాణ కట్టు బొట్టు సాంప్రదాయాలను చూపించటం చాలా మంచిదని తెలంగాణ ఆడపడుచుల మనోభావాలు దెబ్బతినే విధంగా వరంగల్ లో తెలంగాణ ఆడపడుచులచే సుందరాంగుల కాళ్లు కడిగేయడం తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వారు విచారం వ్యక్తం చేశారు. మహాసభకు అధ్యక్షు వర్గంగా దాసర్ల దుర్గమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర బోతు పద్మ, ఎస్కే షమీం, డి.శాంతి సిపిఐ మండల కార్యదర్శులు ఎండి.సయీద్, దిరావత్ లింగనాయక్, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, ఎర్ర ప్రమీల, పోలేపల్లి మమత, లింగంపల్లి సైదమ్మ, కోటమ్మ, మచ్చ శైలజ, సైదమ్మ, రజియా, సుశీల, సీత, ఎస్.పద్మ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

## కమీషనర్ కు ఫిర్యాదు

**మిర్యాలగూడ, మే 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో సిమెంటు రహదారిని ఆక్రమించి మారం శ్రీనివాస్ అనే వ్యక్తి గదులు నిర్మిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని కోరుతూ స్థానికులు పురపాలక కమిషనర్ యూసఫ్ కు ఫిర్యాదు చేశారు. స్థానికుడు జె.శ్రీరామ్మోహన్రావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వినియోగించిన సిమెంటు రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపడుతుండగా స్థానికంగా నడిచి వెళ్లే వారికి వాహనాల వారికి ఇబ్బంది కలుగుతుందన్నారు. గతంలో తమ ఫిర్యాదు చేయడంతో కొంతకాలం నిర్మాణం ఆపేశారని, మళ్లీ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణం నిలిపివేయాలని కోరారు. దీని విషయంలో తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఫిర్యాదు చేసినవారిలో గుండా రమేష్, వెంకటమ్మ మదన్ దుర్గయ్య రాంబాబు లక్ష్మి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, పుష్పలత కస్తూరమ్మ ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమిషన్ల ప్రభుత్వం... జిల్లా కార్యదర్శి ముక్క అనిల్..

**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమిషన్ల ప్రభుత్వమని ఏ మంత్రులు ఎంత కమిషన్ తీసుకున్నారో దర్యాప్తు చేయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే మంత్రి కొండా సురేఖ ఏ మంత్రులు ఎంత తీసుకున్నారు వారి పేర్లు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబీసీ జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో 18,19,20 జరగబోవు గంగమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలని గుండెపూడి పెద్దగొల్ల బింగి రమేష్ యాదవ్, బురహాన్ పురం పెద్ద గొల్ల ఆబోత్ కొమరయ్య, సారగోళ్ళలు బింగి లింగమంతులు , కేశబోయిన వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ తారీఖున జల బిందెల కార్యక్రమం, 19 దేవుని గంపలు వెలుతాయని, అదేవిధంగా 20వ తారీఖున పట్నం వేస్తారని తెలిపారు.



# గత రబీ కంటే 160 శాతం అదనం

## ధాన్యం కొనుగోలులో రికార్డు
## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలో గత రబీతో పోలిస్తే ఈ రబీలో 160 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రబీ ధాన్యం సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లాలో ఈ రబీలో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్ను ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటివరకు 70 నుండి 80% ధాన్యాన్నీ కొనుగోలు చేశామని ,సుమారు 5 లక్షల 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలియజేశారు. మరో 22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని చెప్పారు. గత సంవత్సరం ఇదే సమయానికి రబీలో 3 లక్షల 3498 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 5 లక్షల 14 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 160 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, టార్పాలిన్ల సమస్యలు లేవని, మొదట్లో రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టకుండా తీసుకురావడం వల్ల సమస్య ఉండేదని, ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవని వెల్లడించారు. జిల్లాలో 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తికానున్నట్లు తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఒకే మిల్లుకు పంపించకుండా జిల్లాలోని అన్ని మిల్లులకు సమానంగా పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ధాన్యం సేకరణపై పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు ఎప్పటికప్పుడు వివరణలు ఇస్తున్నామని, అంతేకాక తనతో పాటు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, తహసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాలు,ఇరిగేషన్ శాఖ మంత్రి నాలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకించి ఈ రబీ సీజన్లో మాత్రం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అందువలన రైతులెవరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే రబీలో ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని,ఈ సంవత్సరం రబీలో 57 లక్షల ఎకరాలలో వరి ధాన్యం సాగు చేయటం జరిగిందని, సన్నధాన్యం పండించిన రైతులను ప్రోత్సహించేందుకు గాను సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలో ధాన్యం అమ్మిన డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. రానున్న పది, పదిహేను రోజులు జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం సేకరణపై దృష్టి పెట్టాలని, అవసరమైన చోట అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా అవసరం అయితే స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, అలాగే మధ్యంతర గోదాంలను సైతం ఉపయోగించుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదురవకుండా జిల్లా కలెక్టర్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రానున్న వారం, పది రోజులు పూర్తి అప్రమత్తంగా ఉండి ధాన్యాన్ని సేకరించాలని చెప్పారు. వాతావరణాన్ని బట్టి జిల్లా అధికారులు ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్లు తరుగు పేరుతో ధాన్యాన్ని తీయకుండా చూడాలన్నారు. కొన్నిచోట్ల ట్రాన్స్పోర్ట్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీని ద్వారా ధాన్యం కొనుగోలు జాప్యం జరగడానికి వీలులేదని అన్నారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు .రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దాన్యం సేకరణను జిల్లా అధికారులు సీరియస్ గా తీసుకోవాలని, 40 కేజీల బ్యాగు తక్కువగా వస్తున్నదని ఆరోపణలు ఉన్న దృష్ట్యా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు లేకుండా ట్రాన్స్పోర్ట్ శాఖ తరపున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి పత్రికలలో వ్యతిరేక వార్తలు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ముందుగానే ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రెస్ నోట్, ప్రెస్ మీట్ ల ద్వారా సమాచారం అందించాలని చెప్పారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, యజ్ఞంలా దాన్యం సేకరణ పెద్ద ఎత్తున చేయడం జరుగుతున్నదని, దీని ద్వారా ఎన్నో వేల మంది రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నదని, ఇందుకుగాను పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు చేస్తున్నదని, ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఆకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు ఇబ్బంది పడకుండా ముందే సిద్ధంగా ఉండాలని, రాష్ట్రప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని సైతం ఈ సీజన్లో కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనడమే కాకుండా, చెల్లింపులు కూడా వెంటనే చేయించడం జరుగుతున్నదని, రానున్న 15 రోజుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయదేవి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



## మీ అమూల్యమైన ఓటు 2 వ నెంబర్ ముడికే పర్శారాములు కు వేయండి..




**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం నుండి నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే పర్శా రాములు సిద్దిపేటలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ కు నంగునూర్ మండలము నుండి మండల డైరెక్టర్ గా పోటీ లో ఉన్నడు ఈ సందర్భంగా ముడికె పర్శరాములు మాట్లాడుతూ ఈ రోజే శనివారం 17న ఉదయం 8 గంటల నుండి మధ్యాహనం1గంట వరకు ఎలక్షన్లు ఉన్నవి కావున శ్రీ కృష్ణ యాదవ సంఘం లో సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యుడు కూడా 2 నెంబర్ కు వేసి. నన్ను డైరెక్టర్ గా గేల్పిస్తారని ఆశిస్తూ మండలంలోని యాదవులందరూ ఓటు వేసి నాకు సపోర్ట్ చేయాలన్నానీ గెలిచి న వెంటనే మండల యాదవులకు నా వంతు బాధ్యత నెరవేర్చుడానికి సిద్ధంగా ఉన్నానీ తెలుపుతున్నాడు. ముడీకే పర్శ తములు


## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం చేర్యాల పట్టణంలోని వరుణ్ వైస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రసులాబాద్ గ్రామానికి చెందిన వధువు అక్షిత , పోచన్నపేట గ్రామానికి చెందిన వరుడు అజయ్ గౌడుల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, మాజీ మున్సిపల్ ఫ్లోలో లీడర్ మంగోల్ చంటి, చేర్యాల్ టౌన్ సెక్రటరీ బుర గోని తిరుపతి గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, పచ్చిమడ్ల మానస గౌడ్, ఆకుల రాజేష్ గౌడు, బంగారు గళ్ళ కిరణ్, గోనెపల్లి మహేష్ పాల్గొన్నారు.



# దేశభక్తిని ప్రతిధ్వనించే కవితాసంకలనం 'పహాల్గాం' ఆవిష్కరణ





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

విభిన్న సంస్కృతుల మేళవింపుతో కలిసిమెలిసి జీవిస్తున్న భారతీయ జాతీయ సమైక్యతను, మతసామర స్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే ప్రయత్నంగా పెహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిని పరిగణించాలని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతి, మినీ కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సాహిత్య అకాడమీ, భవాని సాహిత్య వేదిక సంయుక్తంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మూడు పుస్తకాలను ఆవిష్కరించి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటనకు ప్రతిస్పందించి సుమారు 136 మంది రాసిన కవితల సంకలనం 'ప్రహల్గాం' అనీ, దీన్ని డా.వైరాగ్యం ప్రభాకర్ త్వరగా తీసుకొచ్చి భారతీయుల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేశారని, భారతీయులు కలిసిమెలిసి ఉండే బహుళ సంస్కృతిని విచ్ఛిన్నం చేయాలనే ఉగ్రవాదుల చర్యను కవులు ముక్తకంఠంతో ఖండించారని ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు చెప్పారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడాలనే లక్ష్యంతో కవులంతా కవిత్వం రాసారని ఆయన ప్రశంసించారు. డాక్టర్ గద్వాల సోమన్న రచించిన సప్తతి గేయ సంపుటిని, వైరాగ్యం ప్రభాకర్ గారి సంపాద కత్వంలో వచ్చిన హాస్యవల్లరి కవిత సంకలనాన్ని కూడా ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ రెండు రాష్ట్రాల్లోని కవులు తమ దేశభక్తిని తెలియజేసేలా కవిత్వం రాశారని, దాన్ని పుస్తకంగా తీసుకురావడంలో ఎంతోమంది సహకరించారని పేర్కొన్నారు. శాంతి, సహనం, సమైక్యతల త్రివేణి సంగమంగా కవులు తమ భావాలను పెహల్గామ్ కవితా సంకలనంలో వ్యక్తీకరించారని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు గ్రంథ సమీక్షలో పేర్కొన్నారు. చౌడూరి నరసింహారావు హాస్యవల్లరి పుస్తకాన్ని సమీక్షిస్తూ సమకాలీన సమాజానికి కావాల్సిన మంచి హాస్యాన్ని అందించిన పుస్తకంగా వివరించారు. డా.గద్వాల సోమన్న తన సప్తతి 70వ సంపుటి 'సప్తతి'లో బాలలను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షతో రచించిన గేయాలను ప్రచురించాననని దానిలోని కొన్ని గేయాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి డా.నామోజు బాలాచారి, డా.కాచం సత్యనారాయణ, గజివెల్లి సత్యనారాయణ స్వామి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం కవితా సంకలనంలో కవితలు రాసిన కవులను, ఆర్థిక సహకారం అందించిన వారని సత్కరించారు. సభా ప్రారంభానికి ముందు చిరంజీవి వంగరి అపూర్వ, పొర్ల అవంతికల నృత్య ప్రదర్శన ఆహూతులను అందరినీ మెప్పించింది. దేశభక్తిని చాటే కవిత్వాన్ని అత్యంత వేగంగా, అందంగా పుస్తకంగా తీసుకొచ్చిన డా.వైరాగ్యం ప్రభాకర్ ని అందరూ అభినందించారు.

# వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి.

## ఉత్తమ వాసవి జిల్లాగా వి 104 ఏ జిల్లా ఎంపిక.





**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

అత్యుత్తమ సేవలు అందించినందుకు కాను వాసవి జిల్లాలో వి 104 ఏ జిల్లా ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ప్రకటించారు, గత ఐదు నెలలుగా వాసవి క్లబ్ నిర్దేశించిన సేవా కార్యక్రమాలు గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విశేష సేవలు అందించి నందుకు ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు ఇటీవల వైజాగ్ లో జరిగినఐ జిబి సమావేశంలోవెల్లడించారు, వాసవి క్లబ్ 32 జిల్లాలో అత్యధి కంగా కే సి జి ఎఫ్, ఐపిసి సభ్యత్వాలనమోదు, నూతన క్లబ్బుల ఏర్పాటు, వాసవి వనిత క్లబ్బుల సభ్యత్వ సేకరణ తదితర అన్ని రం గాలలో అగ్రగామిగా సేవలందించినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపిక చేశారు, ఉత్తమ జిల్లాగా ఎంపిక కావడం పట్ల అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తో పాటు క్యాబినెట్ టీం ను అభినందించారు, స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కమీషనర్ యూసుఫ్ ను సస్పెండ్ చేయాలి

**మిర్యాలగూడ, మే 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో సమస్యలు పరిష్కరించని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పరిశోధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో విపరీత అవినీతికి పాల్పడుతున్నాడని, పట్టణాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీకి



వెళ్ళితే అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ఒన్ టౌన్ బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, కంగరీ వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, మండల సోములు, నాగరాజు, రవి, రమేశ్, అశోక్,శ్రీను పాల్గొన్నారు.

# అపర్ణ నియోమాల్ 1వ వార్షికోత్సవం ది జాయ్ ఆఫ్ గిఫ్టింగ్ వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నల్లగండ్ల లోని అపర్ణ నియోమాల్ తన మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు జరిగే టీ జాయ్ ఆఫ్ గిఫ్టింగ్ అనే ప్రత్యేక వేడుకను ప్రారంభించింది మే 9న ప్రారంభమైన ఈ వేడుక జూన్ 8 వరకు కొనసాగుతుంది ఈ సందర్భంగా అంకర్షకులకు మరియు కళాకారులకు ఒక పండుగ వాతావరణం అంది స్తోంది.మాల్ మొత్తం ప్రత్యేకమైన అలంకరణలతో నిండిపోయింది సందర్శకుల కోసం ప్రతిరోజు వివిధ రకాల కళా మరియు చేతి పనుల వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. స్లైమ్ ఆర్ట్ సాఫ్ట్ టాయ్ తయారీ కొవ్వొత్తుల తయారీ ఫేస్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు సందర్శకుల సృజనాత్మకతను వెలికి తీస్తాయి మరియు వారికి మరపురాని అనుభూతులను అందిస్తాయి.వారాంతంలో సందర్శకులకు మరింత ఉత్సాహంగా ఉంటుంది విక్టోరియా బృందం చేసే అద్భుతమైన షూటింగ్ స్టార్ షో మ్యూజిక్ యొక్క డ్రమ్ సర్కిల్ బాండీస్టిక్ బ్యాండ్ అందించే ఉల్లాసభరితమైన సంగీతం మరియు వివిధరకాల కార్నివాల్ కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు అంటే ఇష్టపడే వారి కోసం అఖిల్ జాక్సన్ నిర్వహించే హై ఎనర్జీ డాన్స్ వర్క్ షాప్ ఒక ప్రత్యేకమైన అనుభవం. ఈ వేడుకల్లో భాగంగా షాప్ అండ్ విన్ అనే ప్రత్యేక పోటీని కూడా నిర్వహిస్తున్నారు 1000 రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలు చేసిన వారికి ప్రతిరోజు మరియు ప్రతివారం లక్కీ డ్రా తీస్తారు ఇందులో గెలుపొందిన వారికి ఆకర్షణీయమైనబహుమతులు అందిస్తారు ప్రతి సందర్శనను ఒక వేడుకగా మార్చేలా ఈ పోటీని రూపొందించారు.

# రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి టౌన్ కమిటీ ఎన్నిక

## –అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ సత్తార్ రసూల్నియామకం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ముస్లిం మైనార్టీల వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో నేలకొండపల్లి టౌన్ నూతన కమిటీ నియామకం జరిగింది.శుక్రవారం మస్జిద్ ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ అబ్దుల్ సత్తార్ రసూల్ గౌరవ సలహాదారులుగా ఖాదర్ బాబా ఉపాధ్యక్షులుగాషేక్ రహీం సహాయ కార్యదర్శిగా కోశాధికారిగా షేక్ సలాం నియమితులయ్యారని తెలిపారు.ఈసీ సభ్యులుగా రఫీ హుసేని ఎమ్ డి అహ్మద్ పాషా నవాబు పాషా ఆసిఫ్ ఖాజా అన్వర్ షేక్ ఇమాం సాహెబ్ సోందుమియా ఖయ్యూం తదితరులను నియమించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముస్లిం మైనార్టీ నాయకులు పాలేరు నియోజక వర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దిన్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని పూర్వ సదర్ లు తదితరులున్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

-ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

-కార్యనిర్వాహక అధ్యక్షులు దీపక్ చౌదరి

-నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ నేతలతో జై భీం జై బాపు జై సంవిధాన్ పై 2వ పట్టణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రామ్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ బద్ధ సంస్థలను ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. కరపత్రాల రూపంలో గోడపత్రిక రూపంలో జై భీం జై బాపు జై సంవిధాన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుకురి వెంకటేశ్వర్లు పైడిపల్లి రోహిణి సత్యనారాయణ రాపర్తి శరత్ 13 డివిజన్లో అధ్యక్షులు పోటీ చేసినటువంటి అభ్యర్థులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ బండి మాధవరం ఏలూరు రవి కుమార్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటిముక్కల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విభాగ కమిటీ నూతన అధ్యక్షుడిగా జక్కుల నవీన్ నియామకం



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ కమిటీ నూతన అధ్యక్షుడిగా జక్కుల నవీన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తించి హుజూర్ నగర్ నియోజకవర్గ న్యాయ విభాగ కమిటీ అధ్యక్షుడిగా తనను నియమించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు జక్కుల నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల నవీన్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి న్యాయ పరమైన అంశాల్లో తగు సలహాలు, సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. నియోజకవర్గ న్యాయ విభాగ నూతన కమిటీ అధ్యక్షుడిగా జక్కుల నవీన్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వధువు వరులను ఆశీర్వదించిన అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :-**

అడ్డగూడూరు మండలం కేంద్రంలో రఘురామ ఫంక్షన్ హాలో చౌళ్లరామారంగ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మంపాటి మల్లమ్మ మల్లయ్య దంపతుల కుమార్తె కోమలత నవీన్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల మధుసూదన్ రెడ్డి, ఆలేరు ఆర్ అండ్ బి డి ఈ నిమ్మనగోటి శ్రీనివాస్, మెట్టు రామ్ రెడ్డి, నిమ్మనగోటి యాదరాములు, ఖమ్మంపాటి సోమన్న, తోట సత్యనారాయణ, తోట రవీందర్, అల్లం వెంకన్న, మందుల నరసయ్య, బెల్లంకొండ యాదయ్య ,చిలుక ఉప్పలయ్య, బాకీ రాంబాబు, ఉపేందర్ చారి, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు పాఠ్యపుస్తకాలే పవిత్ర గ్రంథాలు




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి మల్లికార్జున్ రెడ్డి మరియు రామాంజనేయుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ముందస్తు బడిబాట, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్, ఉల్లాస్ మరియు హ్యాపీ ప్లే స్కూల్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక సౌకర్యాలు వసతులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలే గుడులని, బాలలే దేవుళ్ళని, పాఠ్యపుస్తకాలే పవిత్ర గ్రంథాలని, పాఠశాల మరో భవిష్యత్తు ప్రపంచమని అందుకే ప్రభుత్వ పాఠశాలలకే గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరూపమ, అందే విజయ్ కుమార్, ప్రకాశ్ రెడ్డి, స్వర్ణ కుమార్, పి రాజేశ్వరి, కనక లింగం, బాల్ రెడ్డి, సంపత్ స్వామి మరియు మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ గ్రామ సర్పంచ్ బండ కింది కర్ణాకర్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెం మహేష్, ఎస్ఎంసి మాజీ చైర్మన్లు నరసింహులు, మోకు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుందారపు రాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఏలూరు రాజు, కారోబార్, వివో, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# సమసమాజ మార్గదర్శకుడు మారోజు వీరన్న

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తన నూతన ఆలోచనల మేరకు భారతదేశం లో సమ సమాజం కోసం మార్గదర్శకత్వం వహించిన అమరుడు మారోజు వీరన్న అని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి కొనియాడారు. శుక్రవారం నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో మారోజు వీరన్న 26వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మారోజు వీరన్న కారణంగానే విప్లవోద్యమాలలో నూతన వరవడి లాల్ నీల్ స్నేహ సంబంధాలలో మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న సతీమణి చైతన్య కుమార్తె దిశా సృజన సామాజిక కార్యకర్త లలిత వీర చారి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు కే. విజయ జిల్లా అధికార ప్రతినిధి త్రివేణి గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి కార్యదర్శి ప్రమీల జాయింట్ సెక్రటరీ సరోజిని సలహాదారులు వీరన్న నాయక్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

**-పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని చట్టవిరుద్ధంగా ఆవులు దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

సరిహద్దు చెక్ పోస్టులు

పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ )

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

అడ్డ గూడూరు మండల పరిధిలోని పలువురు మృతి చెందిన కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శించారు .జానకిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కొప్పుల మోహన్ రెడ్డి భార్య సుజాత ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు , అదేవిధంగా చౌళ్ల రామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తోట నవీన్ తండ్రి తోట కిష్టయ్య మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, దర్శనాల అంజయ్య,చిప్పలపల్లి మహేంద్రనాథ్, మెట్టు భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-ఆపదలో ఉన్నప్పుడు మేమున్నామంటూ ఆదుకోవడమే నిజమైన స్నేహానికి నిదర్శనం.**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు మేమున్నామంటూ ఆదుకోవడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి 2009- 2010 బ్యాచ్ స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి షాదుల్ సోదరికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతోపాటు కలిసి చదువుకున్న మహమ్మద్ షాదుల్ చికెన్ సెంటర్, వాటర్ ప్లాంట్ వ్యాపారాలు ప్రారంభించాడు. వాటి కోసం అప్పులు చేశాడు. వ్యాపారాలు అంత లాభసాటిగా లేకపోవడంతో అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.మా స్నేహితుడు షాదుల్ లేని లోటు తీర్చలేనిది, కానీ మా స్నేహానికి గుర్తుగా వారి కుటుంబానికి బాసటగా నిలువడానికి మా వంతు సహకరంగా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. షాదుల్ కి భార్య సల్మా బేగం,ఇద్దరు ఆడ బిడ్డలు ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని పిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం సల్మా బేగంకు తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ 2009-2010 బ్యాచ్ స్నేహితులు బ్యాగరి స్వామీ,కొంగరి శ్రీనివాస్, తుడుం ఇంద్ర కరణ్,అరికెల యాదగిరి, ఇప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన తెలంగాణ రాజ్యాధికారమే మారోజు వీరన్న ఆశయం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

కుల వర్గ జమిలి పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న గారి 26 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు తిరుమలగిరి లోని పూలే-అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న వారు మాట్లాడుతూ. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం తో పాటు తెలంగాణ రావాలని కావాలని పోరు సల్పిన బహుజన కెరటం , వందలాది కుల సంఘాలకు దారి చూపిన దార్శనికుడు మారోజు వీరన్న అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మలి దశ ఉద్యమానికి ఆ రోజు మారోజు ఊపి అ%శీ%దించారు. అణగారిన కులాలు,జాతులు ,తెగలను ఐక్యం చెయ్యడానికి దళిత బహుజన మహాసభ స్థాపించారు. ఐక్య రాజకీయ ఉద్యమాల నిర్వహణ కోసం మహాజన ఫ్రంట్‌ను రూపొందించిన మహానియుడు అని ఆయన వ్యాఖ్యానించారు . ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగన్న , టిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కందుకూరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను , విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు సామయ్య చారి , ఉపేంద్ర చారి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి రమేష్ ( నవ్య ఆర్ట్స్ ) , విజయ్ నాయక్ , అనగందుల మల్లేష్ , సంఘపాక రవి , చిరంజీవి , కందుకూరి శ్రీను , అంబేద్కర్ , దాసు తదితరులు పాల్గొన్నారు.



# వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం వెస్ట్‌జోన్ పరిధిలోని చిల్పూర్, తరిగొప్పుల, నర్మెట్ట ,జనగామ పోలీస్ స్టేషన్లతో పాటు వెస్ట్ జోన్ డిసిపి కార్యాలయమును సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.సమావేశ ప్రాంగణాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్‌జనగామ ఏసిపి కార్యాలయములో నూతనంగా నిర్మించిన వెస్ట్ పోలీస్ అధికారుల సమావేశ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రారంభించారు. అనంతరం ఈ సమావేశ ప్రాంగణంలో పోలీస్ కమిషనర్ పండ్ల మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ ఏఎస్పీ చైతన్య నితిన్, ఏసిపిలు భీం శర్మ,నర్సయ్య ఇన్స్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం టిటిడిసి హాల్ హవేలీ రెస్టారెంట్ ఎదురుగా వైరా రోడ్ ఖమ్మం నందు ఈ నెల 22 న జరిగే తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభను పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి చే కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం నిర్వహిస్తున్న మహాసభ కార్యక్రమాలు సంఘ బాధ్యుల అంకిత భావాన్ని చాటి చెబుతున్నాయని అన్నారు.గ్రామీణ వైద్యులకు తన అభినందనలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియాలతో పాటు వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ సంఘ జిల్లా నాయకులు అఫ్జల్ మియా మన్సూర్ అలీ ఇస్సాక్ పాషా సుల్తాన్ బాబా నాగుల్ మీరా సోందుమియా అహ్మద్ ఆశ చాంద్ పాషా మహమ్మద్ ఖాసీం అమీర్ శ్రీరామ్ గిరి జానీ సహజహాన్ ఇమామ్ సైదా ఖలీల్ మహిమూద్ యాసీన్ రహీం హమీద్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని రేపాక (డి )గ్రామంలో పిడుగుపాటు గురై 13 గొర్రెలు మృతి చెందాయి. ముక్కామల మహేష్ 7 గొర్రెలు, గొలుసుల నరసయ్య 3 గొర్రెలు, గొలుసుల సీతారాము 2 గొర్రెలు, ముక్కామల మల్లయ్య 1 మొత్తం 13 గోర్లు పిడుగుపాటుకు మృతి చెందాయి. గురువారం రాత్రి వచ్చిన ఉరుములు, మెరుపులతో పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి చెందాయని గొర్రెల కాపరులు తెలిపారు , శుక్రవారం పశు వైద్యాధికారి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ ఐ రాజేష్ పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలను పంచనామా చేసి పై అధికారులకు రిపోర్ట్ పంపామని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించాలని గొర్రెల కాపరులు కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం చేరడం కోసం నిత్యం పర్యవేక్షణ

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో యాసంగి ధాన్యం సేకరణపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల గురించి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో 182 ధాన్యం కొనుగోలు సెంటర్ల లో 2024- 25 రబీ సీజను కు గాను జిల్లా నుండి రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ అంచనా వేయగా ఇప్పటివరకు దాదాపు 87 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని ఏర్పాట్లు చేశామని,నిత్యం పర్యవేక్షణ చేయడం




జరుగుతున్నదని వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండి డిసిఓ నీరజ , డిఏఓ అనురాధ, డీఆర్డీఓ కౌసల్య దేవి, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎస్ఓ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె...జూలై 9కి వాయిదా

మిర్యాలగూడ, మే 16 అక్షిత ప్రతినిధి :

ఈనెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలు వాయిదా వేసినట్టు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను ముమ్మరంగా అమలు చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా అమలు అవుతున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. దేశంలో ఉన్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జులై 9 కి సమ్మెను వాయిదా వేశారని తెలిపారు. సమ్మె విషయంపై సంఘటిత అసంఘటిత రంగ కార్మికులలో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, గుణగంటి రామచంద్రు, బొచ్చు కోటిరెడ్డి, భాష పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయిదత్త ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, మే 16 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం రైల్వేకాలనీలో శ్రీసాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున శ్రీనాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, సీత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## మాదకద్రవ్యాల మాయలో ఉంటే యువత భవిష్యత్ ఆగం

తిరుమలగిరి/ నాగారం, అక్షిత ప్రతినిధి:-

నాగారం మండలం పస్తాల గ్రామంలో శుక్రవారం నాడు గంజాయి మాదక ద్రవ్యాల వాటి వినియోగాన్ని అరికట్టడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏర్పాటుచేసిన కళాజాత సమావేశంలో గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలను జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం మాదకద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయి మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే సొసైటీలో ఉనికి కోల్పోతారని సంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకం భారతి పథకాలను ప్రజల చెంతకు చేరేలా కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డి, శివకుమార్, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి

### మిల్లర్లు ధాన్యం దిగుమతి వెంటనే చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

ధాన్యం త్వరిగతిన కాంటాలు వేసి మిల్లులకి తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూర్యాపేట మండలంలోని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే రాయినిగూడెం -2,ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బాలెంల 2,పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎర్కారం,పిల్లలమర్రి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయిందని మిగిలిన ధాన్యాన్ని సాధ్యం అయినంత త్వరగా పూర్తి అయ్యేలాకృషిచేస్తామని,లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపిస్తామని,అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని మూడు రోజులలో కాంటాలు వేసి ధాన్యం మిల్లులకి తరలించాలని సూచించారు. ఇప్పటివరకు మెప్మారాయినిగూడెం2కొనుగోలు కేంద్రం నుండి 6220 క్వింటాలు, ఐకేపీ బాలెంల 2 నుండి 17000 క్వింటాలు, పి ఏ సి ఎస్ పిల్లలమర్రి నుండి 13,333 క్వింటాలు, ఎర్కారం నుండి 17000 క్వింటాలు ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని సంబందిత నిర్వాహకులు అదనపు కలెక్టర్ కి వివరించారు. తిరుమలగిరి మండలంలోని ఎ ఎస్ ఆర్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్, సెంటర్ ఇంచార్జి లి ఫణీమా, పుష్ప లత, వెంకటరెడ్డి, సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ మే 16 అక్షిత ప్రతినిధి :

శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో రైతులు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు తక్కువ, ఎక్కువ సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించేలా సాగు పద్ధతులు అవలంబించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్ లు కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, మిర్యాలగూడ మండలం జప్తివిరప్పగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్యక్రమ విశిష్టతను రైతుల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచి దిగుబడులు సాధించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కాలానుగుణంగా పంటల మార్పిడి జరగాలని వారన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో సలహాలు, సూచనలివ్వాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ పై విత్తనాలు అందిస్తుందన్నారు. కార్యక్రమ విశిష్టతను పెద్దలకు రైతులకు సాగునీటి సమర్థ వినియోగం తక్కువ యూరియా వాడకంపై ఇంచార్జ్ ఎడిఎ డి.సైదానాయక్ అవగాహన కల్పించారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్ డాక్టర్ లింగయ్య, కెవికే శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ ముఖ్యమైన విత్తనాలను లభ్యతను పంట కోతలలో విత్తనాలు కొనుగోలులో రసీదులను భద్రపరుచుట సమగ్ర పురుగు తెగుళ్ళ మందుల సద్వినియోగం చెట్లు నాటుట పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. నల్గొండ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి మిర్యాలగూడ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నసీమా మెహ్రీన్ కూరగాయలు పళ్ళతోటలు పామాయిల్ సాగులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, సహకారాలను వివరించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రసీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగు నీటిని ఆదా చేయండన్నారు. భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలనే అంశాలకు రైతులకు వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్, మత్స్య శాఖ అధికారి కిషోర్, ఆత్మ ఎటిఎం కృష్ణానాయక్, ఆత్మ మిర్యాలగూడ చైర్మన్ శ్రీనివాస్ రావు, తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు రామ్ బాబు, నరసింహ, అభ్యుదయ రైతులు వి.చలపతిరావు, ఎస్కే జిందా, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి.షఫీ, రమేష్ లు పాల్గొన్నారు.

